RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 - సంచిక : 290 పేజీలు : 7 వెల: రూ : 2 ఆదివారం, 10 - మార్చి 2024

# ఐటీఐ విద్యార్థులకు గుడ్ న్యూస్..

## ప్రభుత్వంతో టాటా టెక్నాలజీస్ ఒప్పందం

వాస్తవ తెలంగాణ న్యూస్ : ఐటీఐ విద్యార్థులకు శుభవార్త. ఐటీఐ కోర్సుల రూపు రేఖలు మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలోని 65 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సంబంధిత ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనున్న టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (%ఝ%). ప్రభుత్వ భాగస్వామ్యంతో టాటా టెక్నాలజీస్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది.9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సులను నిర్వహించనున్నారు. ఐటీఐ కోర్సుల రూపురేఖలు మార్చే దిశగా ముందడుగు వేసిన ప్రభుత్వం.. 2024-25 విద్యాసంవత్సరం నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేస్తోంది. 2024-25 విద్య సంవత్సరం నుంచే ఇంజనీరింగ్ కోర్స్‌లకు ధీటుగా ఐటిఐ కోర్సులను మార్చనున్నారు.ఇదిలా ఉంటే ఐటీఐలలో సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఈ ఏడాది ప్రారంభంలో టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమైన విషయం తెలిసిందే. ఇక కోర్సుల నిర్వహణకు అవసరమైన యంత్రాలు, సాఫ్ట్‌వేర్‌ను అందించడంతో పాటు ప్రతీ ఐటీఐలో ఇద్దరు మాస్టర్ ట్రెయినర్లను టాటా సంస్థ అందించనుంది. ఈ ప్రాజెక్టును ఐదేళ్ల పాటు టాటా సంస్థ ఉచితంగా అందించనుంది. తొలుత 50 ప్రభుత్వ ఐటీఐల్లో కోర్సును అందించాలనుకున్నారు కానీ, ప్రస్తుతం ఈ సంఖ్యను 65కి పెంచారు.



# ఉత్తరాంధ్ర నేతలతో వైఎస్ జగన్ ప్రత్యేక సమావేశం



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. పరిపాలనా రాజధానిగా విశాఖను ప్రకటించిన తర్వాత ఉత్తరాంధ్రలో మళ్ళీ తిరిగి పాగవేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగా 2019 ఫలితాలకు ఏమాత్రం తగ్గకుండా త్వరలో జరగబోయే ఎన్నికల్లో విజయం సాధించేలా అడుగులు వేస్తోంది. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల 34 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో అనుసరించాల్సిన వ్యూహాలు, పోల్ మేనేజ్మెంట్, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఉన్న పార్టీ పరిస్థితి ఏంటి, నియోజకవర్గంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఇక ఎన్నికల్లో మూడు పార్టీలు ఏకమై వస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గంలో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు ఏంటి అనే దానిపై దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటన ముగిసిన నేపథ్యంలో అభ్యర్థులంతా నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.ఇప్పటికే నియోజకవర్గాలకు సంబంధించి సమన్వయకర్తలే దాదాపుగా అభ్యర్థుల జాబితా ఉండే అవకాశం ఉందని అందులో భాగంగానే ప్రత్యేకంగా వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలతో సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం తరువాత ఇకపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో మార్పులు ఉండబోవని సమావేశానికి హాజరైన వారే దాదాపు అభ్యర్థులనే సంకేతాలను బలంగా ప్రజల్లోకి తీసుకుళ్లే ప్రయత్నం చేసింది. ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడానికి ప్రధాన కారణం.. తెలుగుదేశం పార్టీ బలంగా ఉందన్న ప్రచారానికి చెక్ పెట్టడం కోసమని అంటుంది వైసిపి అధిష్టానం. పరిపాలన రాజధానిగా విశాఖపట్టణాన్ని ప్రకటించిన నాటి నుంచి ఏపీ రాజకీయం మొత్తం ఉత్తరాంధ్ర ,అమరావతి కేంద్రంగా తిరుగుతోంది. ఈ నేపథ్యంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని నిరోధించేలా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని సజ్జలరామకృష్ణా రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

# ఎన్నికల అప్పుడే రాజకీయాలు అభివృద్ధి మా లక్ష్యం



**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

ఉప్పల్, మార్చి 9 ( వాస్తవ తెలంగాణ ): ఎన్నికలప్పుడే రాజకీయాలని అభివృద్ధి మా లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ నల్లచెరువు శివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి స్వాగతం ఉపన్యాసం చేస్తూ ఉప్పల్ ప్రాంతంలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఉప్పల్ అభివృద్ధి కోసం అడక్కుండానే 10 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రాంత సమస్యలన్నింటిపై నాకు సంపూర్ణ అవగాహన ఉందని స్పష్టం చేశారు. ఉప్పల్ కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ప్రాంత సమస్యలపై కౌన్సిల్లో ప్రస్తావనించడం వల్లే అనేక నిధులు మంజూరయ్యాయని మాట్లాడే అవకాశం



మేయర్ ఇవ్వడం అభినందనీయమన్నారు.హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముందడుగు పడింది .అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. వచ్చే 25 ఏళ్లలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లనున్నాం,వేగంగా సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాం. చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జా విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు.దీనిపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు వెల్లడించారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత, శాంతి , దేవేందర్ రెడ్డి, బొంతు శ్రీదేవి జలమండలి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# హైలైట్స్

## రైతుల ఆందోళనపై నిఘా వర్గాల హెచ్చరిక..!

**పోలీసుల హై అలెర్ట్..!**

రైతుల ఆందోళన నేపథ్యంలో నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీతో పాటు ఐదు రాష్ట్రాల పోలీసుల రైతుల ఆందోళనపై దృష్టి సారించారు. దేశ రాజధాని వైపు రాకుండా అడ్డుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 10న నాలుగు గంటల పాటు రైల్‌రోకో నిర్వహించాలని రైతు సంఘాలు



పిలుపునిచ్చాయి. ఈ నెల 14న రాంలీలా మైదాన్‌లో కిసాన్ మహా పంచాయత్ జ ం ు ఎా ల ని నిర్ణ యిుంచాయిు. అయితే, మొన్నటి వరకు ట్రాక్టర్లతో ఆందోళన చేపట్టిన రైతులు ప్రస్తుతం అందుకు భిన్నంగా ఢిల్లీకి చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో రైలు, మెట్రోతో ఇతర రోడ్డు రవాణా మార్గాలు సైతం పోలీసు నిఘా రాడార్‌లోనే ఉన్నాయి. హర్యానా, పంజాబ్, యూపీ, రాజస్థాన్ పోలీసులు అప్రమత్తమయ్యారు.హర్యానా, పంజాబ్‌కు చెందిన వేలాది మంది రైతులు శంభు, ఖానౌరీ సరిహద్దులకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఢిల్లీకి బయలుదేరారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి సైతం రైతులు ఢిల్లీకి చేరుకుంటారని భావిస్తున్నారు. కేవలం బస్సులు, రైలు, మెట్రో ద్వారా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్దకు చేరుకోవాలని రైతులు భావిస్తున్నారు. కార్లు, జీపులు, చిన్న బస్సులు తదితర వ్యక్తిగత రవాణాను వినియోగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులకు రైతులను అడ్డుకోవడం సవాల్‌గా మారనున్నది. జంతర్ మంతర్ వద్దకు రాకుండా అడ్డుకుంటున్నట్లుగా పోలీసులు చెప్పనప్పటికీ 144 సెక్షన్ విధించారు. నిరసనకు ఎవరినీ అనుమతించడం లేదు. అయితే, ఢిల్లీలోకి రైతులు ప్రవేశించాక అల్లకల్లోం సృష్టించే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు సమాచారం. ప్రధాని, హోంశాఖమంత్రితో పాటు పలువురు వీవీఐపీల ఇండ్ల ఎదుట నిరసన తెలిపే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు సమాచారం.

## భాగ్యనగరం నుంచి ఐదు జిల్లాలకు బేఫికర్ జర్నీ



రాజధాని హైదరాబాద్- ఉత్తర తెలంగాణ కనెక్టివిటీపై స్పెషల్‌గా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్‌రెడ్డి. ఐదు ఉత్తర తెలంగాణ జిల్లాలకు అత్యంత వేగంగా చేరుకునేలా రూట్లన్నీ క్లియర్ చేస్తోంది కొత్త ప్రభుత్వం. ఇందుకోసం రెండు కారిడార్లు సిద్ధం చేస్తోంది. ఈ రెండూ రెండు గేట్‌వేలుగా మారబోతున్నాయి ఉత్తర తెలంగాణకు.మొదటిది.. కరీంనగర్ రాజీవ్ రహదారికి అనుసంధానంగా రాబోయే ఎలివేటెడ్ కారిడార్. ఇటీవలే కేంద్రం లైన్ క్లియర్ చేయడంతో నిర్మాణంపై దృష్టి పెట్టింది రేవంత్ సర్కార్. ప్యారడైజ్ నుంచి ఓఆర్ఆర్ జంక్షన్ వరకు 18 కిలోమీటర్ల మేర సాగి రాజీవ్ రహదారిని టచ్ చేస్తుంది ఈ కారిడార్. ఇది పూర్తయితే కుత్బుల్లాపూర్, మేడ్చల్ పరిసర ప్రాంతాలు హైటెక్ సిటీతో సమానంగా అభివృద్ధి చెందే ఛాన్సుందని చెబుతోంది రేవంత్ సర్కార్. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ వైపు వెళ్లేవారికి ఇది గుడ్‌న్యూస్. ఇక మీదట ఈ జిల్లాల వారు ట్రాఫిక్-ఫ్రీ జర్నీ చేసుకోవచ్చు. ఇక రెండోది.. మేడ్చల్ జాతీయ రహదారికి కనెక్ట్ అయ్యే విధంగా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్. సీఎం రేవంత్ చేతుల మీదుగా కాసేపట్లో శంకుస్థాపన జరుపుకోనుంది. 1580 కోట్ల ఖర్చుతో 5.3 కిలోమీటర్ల పొడవున నిర్మించే ఈ రోడ్-కమ్-మెట్రో రైల్ కారిడార్.. ఉత్తర తెలంగాణకు మరో ఎంట్రీ పాయింట్ కాబోతోంది. జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాల ప్రజలకు, జంటనగరాల్లో వాహనదారులకు గుడ్ న్యూస్ ఇది.ఆరు లేన్లలో నిర్మించే ఈ కారిడార్ నిర్మాణంతో %చీ%-44కి మహర్దశ పట్టే ఛాన్సుంది. %--%ఈ ఎలివేటెడ్ కారిడార్ మరో స్పెషాలిటీ ఏంటంటే.. రోడ్డుమార్గంతో పాటు, మరికొన్నిరోజుల్లో ఇక్కడ మెట్రో లైన్ నిర్మిస్తారు. ఈ రకంగా నగరంలో ఇది తొలి డబుల్ డెక్కర్ కారిడార్ కాబోతోంది. %--%హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు మేడ్చల్-మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే %చీ%-44పై ఇక ట్రాఫిక్ నరకం ఉండబోదన్నమాట. %--%సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫాం రోడ్డు దగ్గర ముగుస్తుంది.సో%శా% ఈ రెండు కారిడార్లూ సిద్ధమైతే.. ఉత్తర తెలంగాణ టు హైదరాబాద్.. హైదరాబాద్ టు ఉత్తర తెలంగాణ.. ఇక బేఫికర్‌గా ప్రయాణించొచ్చన్నమాట.

# డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మందముల పరమేశ్వర్ రెడ్డి

## -ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో





చిలుకా నగర్, మార్చి 9 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డే అండ్ నైట్ క్రికెట్



టోర్నమెంట్ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్య అతిధులుగా పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీ నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ వీక్షించేందుకు చుట్టుపక్కల ఉన్న కాలనీ నుండి ప్రేక్షకులు మరియు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు చాలామంది వచ్చారని ఈ కార్యక్రమాలను నిర్వహించిన రాజేష్ ముదిరాజ్ మిత్రబృందానికి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమాలకు ఎల్లవేళలా వారికి నా సహాయ సహకారాలు ఉంటాయని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగం రెడ్డి ,పాశికంటి నాగరాజ్ ,నల్లవెలి మహేందర్ ముదిరాజ్ ,శ్రీరాములు ,దండుగల శంకర్ ,గండికోట గణేష్ ,శ్రవణ్ ,అమర్ ,సత్యం ,జగదీష్ ,రాజేష్ ,భాస్కర్ రెడ్డి ,ఫన్నీ ,హస్సన్ ,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ విజయ దుర్గ ఉప్పలమ్మ దేవాలయంలో ఘనంగా శివ కళ్యాణ మహోత్సవం





## -ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పరిపూర్ణ శాస్త్రి, దినేష్ శాస్త్రి ల ఆధ్వర్యంలో



ఉప్పల్, మార్చి 9( వాస్తవ తెలంగాణ ):మహాశివరాత్రి మహోత్సవ సందర్భంగా ఉప్పల్ బీరప్ప గడ్డలోని శ్రీ శ్రీ విజయదుర్గ ఉప్పలమ్మ దేవాలయం శుక్రవారం రాత్రి అభిషేకాలు శివ కళ్యాణం ఘనంగా జరిగింది. శివ కళ్యాణ మహోత్సవం లో నార్త్ ఫేస్ రియల్ ఎస్టేట్ నారాయణ చారి దంపతులు, బీరప్ప గడ్డ కళానిలయం సిల్క్ సారీస్ బిజినెస్ వ్యాపారవేత్త నరే నరేందర్ దంపతులు, సికింద్రాబాద్ రాణిగంజ్ ఎస్ కె ఎఫ్ బేరింగ్ అండ్ ఏజెన్సీ డీలర్ సురేందర్ దంపతులు , ఉప్పల్ బీరప్ప గడ్డ కాలనీవాసులు భక్తులందరూ పాల్గొని విజయోత్సవం చేశారు. పూజలు, అభిషేకాలు స్వామి వారి కళ్యాణం శ్రీశ్రీ విజయదుర్గ ఉప్పలమ్మ దేవాలయ అభివృద్ధి ప్రధాన అర్చకులు దేవాలయ పూజారిలు బ్రహ్మశ్రీ పరిపూర్ణ శాస్త్రి , దినేష్ శాస్త్రి ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# చాందిని క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నేత నెమలి అనిల్ కుమార్







మల్లాపూర్, మార్చి 9( వాస్తవ తెలంగాణ ):మహా శివరాత్రి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి టాస్ వేసి టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాదరణ పొందుతున్నాయని అభినందించారు . శాంతి యూత్ క్లబ్ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాంతి యూత్ క్లబ్ ప్రతినిధులు నెమలి అనిల్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాంతి యూత్ క్లబ్ సలహాదారు ఫైళ్ల ప్రవీణ్, నిర్వాహకులు కోయలకొండ రాజేష్, మెండ రఘు, ఎస్. వి. శశి, సంపత్, శ్రీనివాస్, మెహ్రాజ్ తదితరులు

# లక్ష్మీ నరసింహస్వామి అఖండ జ్యోతి పాదయాత్రలో పాల్గొన్న ఎంపీఆర్





ఉప్పల్, మార్చి 9 ( వాస్తవ తెలంగాణ ): శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి 30వ అఖండ జ్యోతి పాదయాత్రలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.అఖండ జ్యోతి పాదయాత్ర ఉప్పల్ కు చెందిన మేకల సుధాకర్ రెడ్డి , మేకల రామకృష్ణ రెడ్డి ల ఆధ్వర్యంలో చేపట్టారు. శుక్రవారం రాత్రి రథం ఉప్పల్ కు చేరుకుంది.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, మిగతా కాంగ్రెస్ నేతలు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అఖండ పాదయాత్ర లో పాల్గొన్నారు, ఈ అఖండ పాదయాత్ర లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సుధాకర్ రెడ్డి , తెల్కల మోహన్ రెడ్డి ,సుధాకర్ శెట్టి , మేకల రామకృష్ణ రెడ్డి , బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,పాలడుగు లక్ష్మణ్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

# హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన



హబ్సిగూడ, మార్చి 9 ( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో అద్వితీయమైన బ్రాండెడ్ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శించారు. ఈ ఆభరణాల ప్రదర్శన డాక్టర్ ఆశాజ్యోతి, న్యాయవాది మాధవి, కె స్వరరూపలత, నీలా బాదవత్, మలబార్ గోల్డ్ డైమండ్స్ టీం మెంబెర్స్, ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు.ఈ ప్రదర్శన హబ్సిగూడ షోరూపంలో మార్చి 17 వరకు నిర్వహించబడుతుందని, 22 కారెట్ల పాత బంగారం మార్పిడిపై 0 % తగ్గింపును పొందవచ్చునని షోరూం హెడ్ మొహమ్మద్ అహమ్మద్ సోఫీ తెలిపారు.మలబార్ గోల్డ్ %ಽ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయంమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బిఐఎస్ హెచ్యుఐడి హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాలనుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని సోఫీ తెలిపారు. ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారిత, ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. షోరూం హెడ్ మొహమ్మద్ అహమ్మద్ సోఫీ వివరించారు.

# శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





మౌలాలి, మార్చి 9 ( వాస్తవ తెలంగాణ ): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల హెచ్ బీ కాలనీ ఫేజ్ -2 లో విఘ్నేశ్వర దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్ నాయుడు, ఉపాధ్యక్షులు రాజాచారి, సెక్రటరీ రమేష్, కోశాధికారి శివాజీ, జలగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగా ఏర్పాట్లకోరకు ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సమీక్ష సమావేశం



కాప్రా, మార్చి 9 ( వాస్తవ తెలంగాణ ): సైనిక్ పురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిమ్ మతపెద్దలు తో కలిసి రంజాన్ పండుగా ఏర్పాట్లగురించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జిహెచ్ఎంసీ సంబందిత ఆధికారులు జలమండలి ,శానిటేషన్ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో వేంటనే మాట్లాడి రంజాన్ పండుగా ఏర్పాట్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చేయాలని, సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, ఉప్పల్ నియొజకవర్గం మైనార్టీ ఇంచార్జ్ ఎం.కె. బద్రుద్దీన్ ,అలీమ్ , ఎండి. రహీమ్ ,షరీఫ్ ,ఇమ్రోజ్ ఖాన్ , ఎం.డి. రఫీక్ ,నయీమ్ ,గౌష్ తదితరులు పాల్గోన్నారు.

# నాడు ఎంపీగా నేడు సీఎంగా అభివృద్ధికి రేవంత్‌రెడ్డి కృషి






**-కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్, మార్చి 9( వాస్తవ తెలంగాణ ): నాడు ఎంపీగా నేడు సీఎంగా రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంత సమస్యలు తెలిసిన ప్రజాప్రతినిధిగా సీఎం అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నట్టుగా చెప్పారు. శనివారం ఉప్పల్‌లోని నల్లచెర-వు ప్రాంతంలో రూ. 199. 80 కోట్లతో చేపట్టిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ఇటీవలనే ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. ఇటీవలనే నియోజకవర్గంలోని అ న్ని కూడళ్ల అభివృద్ధికి కావాల్సిన నిధులను కేటాంచారని గుర్తు చేశారు. ఇదే విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎప్పటికీ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జనసేన బి జే పి పొత్తు చారిత్రకం :బాబు



ఉదయగిరి మార్చి 9 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఇక్కడ భారతీయ జనతా పార్టీ, జనసేనపార్టీలతో పొత్తు కలవటంచారిత్రక అంశమనితెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ అన్నారు. శనివారంనియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం,రాష్ట్రంలోని నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం, లక్షల ఎకరాల సాగుభూములు ఉన్నప్పటికీ నీటికి నోచుకోని రైతాంగం కోసం, రాష్ట్రానికి ఒక చిరునామాగా ఉండాల్సిన రాజధాని కోసం తెలుగుదేశం పార్టీ బిజెపితో జనసేనతో పొత్తు కుదుర్చుకోవాల్సి వచ్చిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పరిపాలనకు చరమగీతం పలకాల్సిందేనని మూడు పార్టీల పొత్తుతో వైయస్సార్సీపి పతనం కాక తప్పదనిఆయన అన్నారు. మద్యపానం పూర్తిగానిషేధిస్తాననిఅధికారం రాగానే నాశరకం మద్యం అమ్మి సొమ్ము చేసుకుంటూఎంతోమందిమృతికి ప్రభుత్వమే కారణమైందని ఈ రాష్ట్రంలో జరిగిన మద్యం మరణాలన్నీ ప్రభుత్వ హత్యలు అని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన పై విరక్తి చెంది ఉన్నారనిఅన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని అవినీతి అక్రమాలు చేసే వైసీపీ ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. బిజెపి జనసేన పొత్తుతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ సి రమణారెడ్డి, రవీంద్రబాబు,శంకర్ రెడ్డి వెంకటేష్ యాదవ్ సు బ్బారెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇలా ఉంటే రోగాలు రావా



ఉదయగిరి మార్చి 9 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి లో డ్రైనేజి వ్యవస్థ రోజు రోజుకూ అస్థవ్యస్థ%శీ%గా తయారు అవుతోంది. కాలువల్లో ప్రవహించవలసిన మురుగునీరు రోడ్లమీద ప్రవహించటం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. పోస్ట్ ఆఫీస్ వీధి, యాదవ వీధి లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. పరిస్థితులు ఇలావుంటే రోగాలు రాకుండా ఉంటాయా అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఎన్నికల్లో డ్రైనేజి వ్యవస్థ అనేది ఒక వాగ్దానంగా మారిందే కానీ సమస్య మాత్రం తీరటం లేదు. పెరుగుతున్న జనాభా కు వారి అవసరాలకు తగిన విధంగా డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం వలన మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. నిరంతరం ప్రజలు, పాఠశాల విద్యార్థులు మురుగు నీరు తొక్కుతూ వెళ్లే పరిస్థితి నిరంతరం నెలకొంది. ప్రభుత్వ వైద్య శాల దగ్గర ఉదయగిరి సీతారామపురం రోడ్డులో శివాలయం పక్కన ఉన్న గృహాల నుంచి నేరుగా ఆర్ అండ్ బి రోడ్డు మీదకి మురుగని రోజులు పెట్టడం కూడా విద్యార్థులకు ఇబ్బందికరంగా మార-ుతుంది. అడుగడుగునా నిర్లక్ష్యం నెలకొన్న ఉ దయగిరి గ్రామపంచాయతీలోయథారాజా తథా ప్రజా అన్నట్టుగా ప్రజలు అలాగే ప్రవర్తించడం పాలకులు అధికారులు కూడా పట్టనట్టు ఉండటం రోగాలకు స్వాగతిస్తున్నట్లుగానే ఉందనిపలు రావేదం వ్యక్తం చేస్తున్నారు.

# వైభవంగా దేవతా మూర్తుల బ్రహ్మోత్సవం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు అడుగడుగునా భక్తులు దేవత మూర్తులను దర్శించుకుని కార్యకర్తలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై దేవతామూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు

# గవద బిల్లల వ్యాధిపై సర్వే జరిపించండి: సజీల్



ఉదయగిరి మార్చి 9 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గంలో విజృంభిస్తున్న గవద బిళ్ళల వ్యాధిపై అత్యవసరంగా సర్వే జరిపించాలని తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం యువ నాయకుడు సయ్యద్ సజీల్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని 8 మండలాలలో గవద బిల్లల వ్యాధితో చిన్నారులు మంచం పట్టి ఉ న్నారని ప్రైవేటు వైద్యశాలలో చుట్టూ తిరుగుతూ నాటు వైద్యాలను ఆశ్రయిస్తున్నప్పటికీ చిన్నారులు వ్యాధి తీవ్రత వల్ల కనీసం పాలు కూడా తాగలేని పరిస్థితికి చేరుకున్నారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించిప్రతి మండలంలో ప్రతి ఇంటికి సమగ్ర సర్వే నిర్వహించిఅత్యవసర వైద్య చికిత్స అందించాలనిఆయన కోరారు. పిల్లలకు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఈ వ్యాధి విస్తరించటం అత్యంత బాధాకరమైన విషయమని రాజకీయాలకతీతంగా పాలకులు అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.

# రాజవోలులో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు





ఏ ఎస్ పేట ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) :ఏ. ఎస్. పేట మండలం రాజవోలు గ్రామంలో వెలిసివున్న శ్రీశ్రీశ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి దేవస్థానం లో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ధర్మకర్త చిట్టమూరు. వెంకటరెడ్డి వారి సతీమణి చిట్టమూరు. సుగుణమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా పలు కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 6 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీశ్రీశ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి దేవస్థానం నందు శివరాత్రి సందర్భంగా ప్రతి ఏడాది చిట్టమూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు.. ఇదే క్రమంలో ఉదయం నుండి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ సాయంత్రం స్వామివారు అమ్మ వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి దేవస్థానం పూజారులు సుధీర్ శర్మ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.. గణపతి హెూమం, చండీయాగం, మహా రుద్రాభిషేకం కార్యక్రమాలతో పాటు శివపార్వతుల కళ్యాణ మహోత-్సవము, ముత్యాల తలంబ్రాల కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు భారీగా పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అనంతరం దేవస్థానం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి నుంచి పోటీ చేస్తా కాంగ్రెస్ నేత గోదా



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉ దయగిరి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే కచ్చితంగా బరిలో నిలుస్తానని ఆ పార్టీ నేత సుందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు అనంతపురంలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఇండియన్ కాంగ్రెస్ యూత్ లీడర్ లంక రామారావు ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజులతో పాటు నెల్లూరు కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ చేవూరు దేవ్ కుమార్ రెడ్డి లను కలిసి నాకు మద్దతు

# మాజీ ఉపరాష్ట్రపతి దృష్టికి ఉదయగిరి సమస్యలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గం లోని పలు సమస్యలపై ఆ పార్టీ నాయకులు మూ డమాల రమేష్ రెడ్డి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు ఉపరాష్ట్రపతి కేంద్ర పథకాలపై నియోజకవర్గంలో మరింత విరివిగా ప్రచారం నిర్వహించాలన్నారు పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు

# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు





**మరిన్ని ప్రాంతాలకు మెట్రో సేవలు**
**అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదు**

బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

ఎల్బీనగర్: మార్చ్ ,9 వాస్తవ తెలంగాణ న్యూస్:హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతామని తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బైరామల్ గూడ రెండవ ఫ్లై ఓవర్ ను శనివారం సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో హైదరాబాద్ నగరాన్ని దశ దిశలా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. నాగోల్ నుండి ఎల్బీనగర్, ఎల్బీనగర్ నుండి ఓవైసీ హాస్పిటల్, అక్కడి నుండి చంద్రాయణగుట్ట మీదుగా ఎయిర్‌పోర్ట్ వరకు, అదేవిధంగా ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు మెట్రో రైలును ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ఫ్లై ఓవర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని, కొందరు అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతకుముందు ఫ్లై ఓవర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దుల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, అధికారులు, పోలీసులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ళపాడు రివర్ కెనాల్ అవినీతి పై విచారణ జరపాలి

**అక్రమాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**విచారణ చేయాలని మండల బిజెపి నాయకుల డిమాండ్**




చేజర్ల మార్చి 09 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)మండలంలోని పెర-ుమాళ్ళ పాడు రివర్ కెనాల్ దగ్గర చల్లప నాయుడు పల్లి గ్రామంలో ఇరిగేషన్ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని మండలంలోని మాముడూరు గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు కుంకు బాలయ్య నాయుడు మరియు అల్లంపాటి నారాయణ రెడ్డి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కెనాల్ నందు 9,90,000, మరియు 95,000 ఎస్టిమేషన్లతో అక్రమ పద్ధతిలో పనులు కేటాయించారని ఆరోపించారు. ఆత్మకూరు డివిజన్ ఇరిగేషన్ అధికారులు తప్పుడు పద్ధతిలో ఎస్టిమేషన్ వేసి రాజకీయ నాయకులకు ఇచ్చి బిల్లులు పొందే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. 10 లక్షల ఎస్టిమేషన్ దాటితే టెండర్లు పిలవాల్సి ఉ ంటుందని టెండర్లు పిలవకుండా ఒకదానికి పదివేలు తగ్గించి మరొకదానికి 5000 తగ్గించి ఎస్టిమేషన్లు వేశారన్నారు. వారికి అనుకూలమైన వారికి అప్పగించి శాంక్షన్ చేసి పర్సంటేజీలు పంచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. 2023 సంవత్సరంలో ఎలాంటి వరదలు రాలేదని కానీ వరదలు వచ్చినట్లు ఎస్టిమేషన్ వేసి ఒక ఇసుక బస్తా కూడా వేయకుండా గండ్లు పూడ్చినట్టు అక్రమ బిల్లులు పొందుతున్నారని వివరించారు. సుప్రీంకోర్టు వారి గైడ్ లైన్స్ ని కూడా ధిక్కరించి మండలంలోని మాముడూరు గ్రామ చెరువు నందు ఇటుక రాయి బట్టీల వారికి మట్టిని అక్రమ పద్ధతిలో పర్మిషన్ ఇచ్చి ఆత్మకూరు శాఖ అధికారులు అక్రమాలకు పాల్పడి ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 80 లక్షల రూపాయల చెరువు మట్టిని అక్రమ లేఔట్ లకు తోలుకొని వెళ్లారని తెలిపారు. ఈ విషయంలో విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య తదితరులు

# దైవసన్నిధిలో అన్నదానం అవకాశం మహాభాగ్యం.

**మల్లెంకొండేశ్వర ఆలయంలో అన్నదానం చేసిన మన్నే రాంగోపాల్ రెడ్డి,గిన్నె వెంకటేశ్వర్లు**

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని పడమటి నాయుడుపల్లి గ్రామంలో వెలసిన శ్రీమల్లెంకొండేశ్వర స్వామి బ్రహ్మోత్సవానికి దైవ సన్నిధిలో సీనియర్ న్యాయవాది మన్నే రాంగోపాల్ రెడ్డి, గిన్నె వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదానం చేయడం మహా భాగ్యంగా భావిస్తున్నామని వారు అభిప్రాయపడ్డారు. ఇక్కడ శ్రీమల్లెంకొండేశ్వర స్వామి మందిరంలో శనివారం పేదలకు, భక్తులకు వారు తన వంతు విరాళంతో అన్న సమారాధన చేశారు.ఆకలికి అందరూ సమానమేనని, పేదా,ధనిక తేడాలేదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అక్కడికి వచ్చి భోజనం చేసిన భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.గత 8సంవత్సరాలుగా మల్లెంకొండేశ్వర స్వామి బ్రహ్మోత్సవ నిర్వహణలో భక్తులకు అన్నదానం కార్యక్రమం చేయడం దేవుడు తమకు ఇచ్చిన అవకాశం మహాభాగ్యంగా భావిస్తున్నట్లు గిన్నె వెంకటేశ్వర్లు దేవుని పట్ల తమ విశ్వాసం వ్యక్తం చేశారు.అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు పడమటి నాయుడుపల్లి గ్రామానికి అనుకోని ఉన్న మల్లెంకొండేశ్వర స్వామి



కొండ కు మా గ్రామం నుండి బయలుదేరి వెళ్లాలి తిరిగి వచ్చే క్రమంలో భక్తులు నడిచి నడిచి నీరసించి పోతారు వారికి కొంత ఉపశమనం పొందడానికి గ్రామంలో ఉన్న ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే ఇక్కడకు వచ్చిన భక్తులు కొండ నుండి దిగి వచ్చే భక్తులు అన్నార్తులు అరగించి నిమ్మల హృదయంతో వెళ్తారనే అన్నదాన కార్యక్రమం ప్రతియేటా నిర్వహిస్తున్నట్లు సీనియర్ న్యాయవాది మన్నే రాంగోపాల్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ

# కల్పగుర్: శివాలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మండలం కల్పగురు గ్రామంలో వెలసిన అతి పురాతమైన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి సందర్శించి షూనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమయము వేషంలో ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు లావణ్య, మరియు దుర్గేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్న శంకర్ రెడ్డి సహకారంతో కౌన్సిలర్ పొన్న రాజేందర్రెడ్డి నేతృత్వంలో గవర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ను సంగారెడ్డి రూరల్ సీఐ అశోక్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో 32 జట్లు తెలపడం ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు టోర్నమెంట్కు ఉత్సవ వంతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి కోరారు.

# సుపరిపాలన కోసమే బిజేపితో పొత్తు : విజయం తథ్యమన్న నారాయణ




నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి కోసమే బిజేపితో పొత్తు పెట్టుకున్నామని, రానున్న ఎన్నికల్లో టిడిపి %--% జనసేన %--% బిజేపి కాంబినేషన్ లో భారీ విజయం ఖాయమని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం ఆయన నెల్లూరులోని 4, 10వ డివిజన్ల పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీ, సిఆర్పీ డొంక ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపికి ఓటు వేసి అభివృద్ధి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజేపితో పొత్తు పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఏపి అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం ఎంతో అవసరమన్నారు. పరిశ్రమలు, రాజధాని అమరావతి నిర్మాణం, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ఈ పొత్తు ద్వారా మార్గం సుగమం అయిందని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి %--% జనసేన %--% బిజేపి కాంబినేషన్ భారీ విజయాన్ని సాధించబోతుందని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందడం ఖాయమని నారాయణ ధీమా వ్యక్తం చేశారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలసిన రామగుండం కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఖాజా నజీముద్దీన్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఖాజా నజీముద్దీన్ ఆధ్వర్యంలో రామగుండ%శీ% కమిషనరేట్ లో నూతనంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ కి అభినందనలు తెలుపుతూ, మర్యాదపూర్వకంగా శాలువాతో పూల బొకే తో సన్మానించడం జరిగింది అనంతరం రాబోయే పవిత్ర మాసం రంజాన్ పండుగ సందర్భంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలు, సూచనలు మేము పోలీస్ కమిషనర్ కి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరికి ఇబ్బందులు కలగకుండా పండగ వాతావరణం లో చేసుకోవాలని కమిషనర్ తెలియజేశారు. రంజాన్ పండుగను అన్ని మతాల వారితో సోదర భావంతో జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా రాత్రిళ్ళు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా చేసుకోవాలని మత పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫూర్, నాజీం, ఆబీద్, మోబిన్, తాజ్ ,సిరాజ్, గౌస్, అరీఫ్, ఎస్ కే సిరాజ్, మజీద్ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళిలిఐ కృష్ణ, ఈ నరేష్. సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడె మోక్రసీ జిల్లా నాయకులు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ. వర్ధంతి సందర్భంగా గోదావరిఖని ఇఫ్ట్ కార్యాలయం లో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రస జిల్లా నాయకులు ఐ కృష్ణ,ఈ నరేష్ లు పాల్గొని మాట్లాడుతూ భూమి, బుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. చిన్న వయసులోనే దోపిడీ, పీడన,అసమానతలు పోవాలని కలలు కన్నాడని,అవి రద్దు కావాలంటే ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని కొనసాగించాలని అజ్ఞాత దళంలో చేరినాడని అన్నారు. అనేక నిర్బందాలను,దాడులను ,ఎన్ కౌంటర్లను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్ట్ నాయకుడుగా జీవించాడని అన్నారు. భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ రవన్న పాత్రను మరువలేనిదని తెలిపారు. 48 ఏళ్లు అజ్ఞాత జీవితంలో ఏనాడు వెనకడుగు వేయకుండా ప్రజా పోరాటాలకు మార్గం చూపాడని కొనియాడారు,పీడిత ప్రజల విముక్తి ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని నమ్మి ఆచరించాడని అన్నారు. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాల వెలుగులో కామ్రేడ్ రవన్న అతి, మితవాదాలకు వ్యతిరేకంగా బలమైన విప్లవ



రాజకీయాలను నిలబెట్టాడని తెలిపారు. కామ్రేడ్ రవన్న పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,మోడీ ఫాసిస్ట్ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని,నూతన రైతు,కార్మిక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆరు పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజలకు,కార్మికులకు,రైతులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని, జంబో నోటిఫికేషన్ ప్రకటించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని లేకుంటే బి.ఆర్.ఎస్ అనుసరించిన విధానాలనే అనుసరిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిసిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ,ఇఫ్ట్ , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య.నాయకులు బతుకుల రాజన్న, సీహెచ్ అబెద్నేగో, ఎడ్ల రవికుమార్,ఐ సాంబయ్య,సోన్నాయిల శివకుమార్,జనగామ రాజన్న, కాసర్ల మల్లేశం,కాంపెల్లి మల్లేశం, ఏ శ్రీనివాస్, అశోక్, సురేష్, చందు, వెంకటేశం. తదితరులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సోమారపు లావణ్య నియామకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లాతెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా-2024 కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ మేరకు బీజేపీ-మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సోమారపు లావణ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మరోసారి అవకాశం ఇచ్చినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి కి బిజెపి అనుబంధ సంఘాల నాయకులు సోమారపు లావణ్య కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నన్ను నియమించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదములు అలాగే బీజేపీ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని బిజెపి పార్టీ నరేంద్ర మోడీ గారు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమం పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ బిజెపి పార్టీ కి ప్రతినిత్యం సేవలు అందిస్తానని నా హృదయపూర్వక ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియ చేస్తున్నాను అని అన్నారు.

## ఆయన కళ్ళు సజీవం ఖని వ్యాపారి నేత్రదానం పుట్టెడు దుఃఖం లోనూ కుటుంబ సభ్యుల మహోపకారం దేవి లక్ష్మీనర్సయ్య సహకారంతో సేకరణ



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, మరణించిన.ఆయన కళ్ళు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి..మరో ఇద్దరు అంధుల జీవితాలకు వెలుగులు నింపాయి. గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన శ్రీ పాద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కొత్వాల సతీష్ తండ్రి, వ్యాపారి కొత్వాల్ కిషన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, స్వచ్ఛంద సేవకులు దేవీ లక్ష్మీ నరసయ్య, అతహరుద్దీన్, పృధ్వి రాజు లు కుటుంబ సభ్యులకు నేత్రదానం పట్ల అవగాహన కల్పించారు . దీంతో పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా.. కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం ఆలోచించి కిషన్ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో దేవి లక్ష్మీ నరసయ్య సహకారంతో హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు. కిషన్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సదాశాయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి శ్రవణ్ కుమార్, రాష్ట్ర ప్రతినిధులు లింగమూర్తి, భీష్మ చారి, కేఎస్ వాసు, జిల్లా అధ్యక్షుడురాజమౌళి, గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి రాజమౌళి, కనకయ్య పాల్గొన్నారు.

# 30 పడకల ఆసుపత్రికి భూమి పూజ

**మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని వట్పల్లి మండలంలో శనివారం వైద్య ఆరోగ్య



శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. మండలంలోని అన్ని గ్రామాలలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో %జజ% రోడ్ల నిర్మాణ పనులకు పల్వట్ల,గౌతాపూర్ నుండి గొర్రెకల్ శివారు వరకు రూ. 1.30 కోట్ల నిధులతో మెటలింగ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని వట్ పల్లిలో 11 కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ భూమి పూజ చేశారు.అనంతరం మండల కేంద్రంలో ఉన్న సేవాలల్ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వట్పల్లి మండల కేంద్రం లో



ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం వెంకట ఖాజా దర్గా వరకు పాదయాత్రగా వచ్చి దర్గా లో చాదర్, గంధం సమర్పణ చేసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం దర్గాలోని లంగర్ లో ప్రజలందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి వెంట జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, పలువురు ఉన్నారు.

# సంగారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన సురేష్ శేఖర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జయరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శేఖర్ ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. నారాయణఖేడ్ కు చెందిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేష్ శేఖర్ కు నిన్న జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ ఖరారు చేస్తూ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసింది. దీంతో ఈరోజు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కలిసి ధన్యవాదాలు తెలిపారు. పూల బోకే ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు వారితో పాటు నరేందర్ రెడ్డి, వంశీచంద్రెడ్డి, పీజీ సభ్యులు ఉన్నారు.

# సిద్ధం సభకు 300 బస్సులు ఏర్పాటు మేకపాటి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :వదిన బాపట్ల జిల్లా మేదరమెట్ల లో జరుగునున్న వైసీపీ సిద్ధం 300 బస్సులు ఏర్పాటు చేసినట్లు ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు ఆయన మాట్లాడుతూ సభకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు నియోజకవర్గం 20,000 మందికి పైగా కార్యకర్తలు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు

# సంగారెడ్డి ఈనెల 11న ప్రజావాణి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 11న ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం తెలిపారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జిల్లా స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు నుండి నేరుగా వినతి పత్రాలు స్వీకరించి పరిష్కరిస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మంచిర్యాల మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు**



వాస్తవ తెలంగాణ న్యూస్ మంచిర్యాల జిల్లా :5 కోట్ల 67 లక్షల రూపాయాలతో మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని09 రంగంపేట,12 గోపాల్ వాడ,04 శ్రీకృష్ణ నగర్, వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంచిర్యాల శాసనసభ్యులు. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ కార్యక్రమంలో అధికారులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వండి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్. మెదక్ జిల్లా తెలంగాణ అధ్యక్షులు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని కోరిన తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ గత 30 ఏళ్లుగా దళిత బడుగు బలహీన వర్గాల, బీసీ ల, మైనారిటీసంక్షేమ ము కోసం పోరాటం చేసిన నాకు మద్దత్తు ఇవ్వాల్సిందిగా బిఎస్ పీ తెలంగాణ అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని పార్టీ కార్యాలయం లో కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. దీనికి ప్రవీణ్ కుమార్ గారు సానుకూలంగా స్పందించి మద్దతు గా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. సానుకూలంగా స్పందించి మద్దతు ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలను ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారితో కలిసి చర్చించడం జరిగింది. బీ ఆర్ ఎస్ తో బీ ఎస్పీ పొత్తును స్వాగతించడం జరిగింది. ఇది మాన్యశ్రీ కాన్షిరాం ఆలోచన కు దగ్గర ఉ ఒదని భవిష్యత్తు లో తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం కేసీఆర్. ప్రవీణ్ కుమార్ పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని బీరయ్య యాదవ్తె లంగాణ ఉ ద్యమకారుడు, బిఎస్ఆర్ రాష్ట్ర సీనియర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్ ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీలో సుమారు 2012 బూతులలో ఈనెల 11వ తారీఖు నాడు ప్రతి బూతులలో ప్రతి కార్యకర్త నిరసన కార్యక్రమం తెలుపాలని నరేంద్ర మోడీ ని లల్లు ప్రసాద్ యాదవ్ ఇండియా కూటమి నాయకుడు నరేంద్ర మోడీ కి అవమానంగా పరివార్లేదు కుటుంబం లేదు అలాంటి వ్యక్తికి ఏం తెలుసు అని మాట్లాడడం జరిగింది దానికి నిరసనగా ప్రతి బూతులలో ప్రతి కార్యకర్త కూడా ఈనెల 11 వ తారీఖున మోడీ మేమంతా ఒక కుటుంబమే అని నిరసన కార్యక్రమం చేయాలని మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్ మాట్లాడడం జరిగింది పాల్గొన్నవారు సదాశివపేట పట్టణ మండల సీనియర్ నాయకులు శ్రీశైలం యాదవ్ సార కృష్ణ కృష్ణ మాస్టర్ విజయ్ కుమార్ సంగమేశ్వర సత్యనారాయణ అంబదాస్ మొగులయ్య బ్రహ్మానంద రెడ్డి రాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 13 న కాంగ్రెస్ నాయకులు వైసీపీలో చేరిక



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ :జంగారెడ్డిగూడెం పట్టణంలోని జెట్టి గురునాథరావు క్యాంప్ కార్యాలయంలో శనివారం కంభం. విజయ రాజు , జెట్టి గురునాథరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెట్టి.గుర్నాథరావు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపిలో చేరనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి దండమూడి కళ్యాణమండపంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసామన్నారు. ఈ సభలో వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ మిధున్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మద్ది క్షేత్రం వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికి దండమూడి కళ్యాణమండపం వరకు ర్యాలీగా తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కావున ఈ కార్యక్రమంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు

## పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ నియంత్రించాలి.

**పాత్రికేయుల అవగాహనా కార్యక్రమంలో డిపిఓ తూతిక. శ్రీనివాస్ విశ్వనాధ్.**




ఏలూరు మార్చి 9 (వాస్తవ తెలంగాణ న్యూస్) : జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో మీడియా కీలక భూమిక పోషించాలని జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం ఎన్నికల నిర్వహణలో మీడియా పాత్ర అంశం, 'పెయిడ్ న్యూస్' , మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ అంశాలపై పాత్రికేయులకు ఏర్పాటుచేసిన అవగాహనా కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విశ్వనాధ్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నియమ నిబంధనల ననుసరించి ఎన్నికల నిర్వహణను జిల్లా యంత్రాంగం చేపడుతున్నదని, ఇందుకు మీడియా సహకరించాలన్నారు. పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ నియంత్రించాల్సిన బాధ్యత మీడియా పై ఉందన్నారు. ఏదైనా సమస్యాత్మకైన వార్తను బ్రేకింగ్ న్యూస్ గా అందించే సమయంలో వార్తలో వాస్తవికతను సంబంధిత అధికారుల వద్ద ధృవీకరించుకున్న అనంతరమే ప్రచురించాలన్నారు. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు పునాదులు వంటివని, నైతికపరమైన ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఓటర్లను చైతన్యపరిచేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలిచి, అటువంటి చర్యలకు ప్రచారం ఇవ్వాలన్నారు. పెయిడ్ న్యూస్ కారణంగా ఓటర్లును తప్పుదారి పట్టించడం ద్వారా నైతికపరమైన ఓటింగ్ కు విఘాతం కలుగుతుందని, అలా కాకుండా మీడియా అడ్డుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కడైనా ఉల్లంఘన జరిగినట్లు మీడియా దృష్టికి వస్తే వెంటనే సంబంధిత రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గత ఎన్నికలలో రాష్ట్రంలో సగటున 79. 77 శాతం వోటింగ్ నమోదైతే, జిల్లాలో 83. 79 శాతం వోటింగ్ నమోదైందన్నారు. విద్యావంతులు ఎక్కువగా ఉన్న జిల్లా కేంద్రమైన ఏలూరు నియోజకవర్గంలో కేవలం 68. 10 శాతం మంది మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఎన్నికల సంఘం రానున్న ఎన్నికలలో " ఓటు కన్నా ముఖ్యమైన పనిలేదు.. నా ఓటు హక్కు ను నేను తప్పనిసరిగా వినియోగించుకుంటాను.. " అనే నినాదంతో వోటింగ్ శాతం 92% పెంచేందుకు చర్యలు చేపట్టిందని, ఈ దిశగా ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు పార్లమెంట్ స్థానానికి 95 లక్షల రూపాయల వరకు, అసెంబ్లీ స్థానానికి 40 లక్షల రూపాయల వరకు ఎన్నికల నిర్వహణ ఖర్చులను ఎన్నికల సంఘం నియంత్రణ ను విధించిందన్నారు. అంతకు మించి ఖర్చు చేస్తే అభ్యర్థులు అనర్హులు అవుతారన్నారు. తమ గళం వినిపించలేని స్థాయిలో ఉన్న బలహీన వర్గాల తరపున వారి గళాన్ని మీడియా వినిపించాల ని శ్రీనివాస్ విశ్వనాధ్ మీడియా ప్రతినిధులకు పిలుపునిచ్చారు. కుల, మత , భాషా ప్రాతిపదికగా ఓటర్లను ప్రేరేపించడం, ఓట్లను వేయమని అడగడం పూర్తిగా నిషిద్ధమని, అటువంటి వాటిని మీడియా ప్రోత్సహించవద్దని సూచించారు. జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మీడియా భాగస్వామ్యం ఎంతో కీలకమైనదన్నారు. ఎన్నికలకు సంబందించిన సమాచారాన్ని ఎన్నికల మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియా లో రాజకీయ ప్రకటనలు చేయదలచిన రిజిస్టర్ ఐన రాజకీయ పార్టీలు ప్రతినిధులు ప్రకటన తేదీకి కనీసం 3 రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమ ఎన్నికల రాజకీయ ప్రకటనలను, న్యూస్ చానెల్స్, కేబుల్ నెట్వర్క్ల ద్వారా, సోషల్ మీడియా, బల్క్ ఎస్.ఎం. ఎస్. లు, వాయిస్ ఎస్.ఎం. ఎస్ లు, తదితర మాధ్యమాల జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ వద్ద తప్పనిసరిగా ఆమోదం పొందిన పిదపే ప్రచురించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం సి ఎం సి కమిటీ సభ్యులు ఎల్. వెంకటేశ్వరరావు, వి. మధుసూర్య ప్రకాష్, వివిధ దినపత్రికలు, న్యూస్ చానెల్స్ కు చెందిన మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలు ఏకరుపెట్టిన వెలమపేట వాసులు

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : వెలమపేటలో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమంలో యువ నాయకులు ఉమ్మడి జనసేన టిడిపి అభ్యర్థి సొంగ. రోషన్ కుమార్ పర్యటించారు. వెలమపేట ఆడపడుచులు ఇంటింటికి హారతి ఇచ్చి ఆశీర్వదిస్తూ వీర మహిళలు రోషన్ ని స్వాగతించారు. ఇంటింటికి మంచినీటి కొళాయి మరియు డ్రైనేజీ ఉన్నాయి కానీ మంచినీటి పంపులో నుంచి నీళ్లు రావటం లేదని,డ్రైనేజీ నుంచి నీరు వెళ్లడం లేదని మహిళలు సమస్యలు వివరించారు. వెలమపేటలో గత 13 సంవత్సరాల నుంచి ఇక్కడే నివసిస్తున్నాము కానీ మాకు ఉండటానికి ఇంటి స్థలం కానీ ఇల్లు కానీ ఇవ్వలేదని, పెన్షన్ రావట్లేదని మహిళ మరియు వృద్ధులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగ.రోషన్ కుమార్ మాట్లాడుతూ.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్య ఇంటి సమస్య మరియు పెన్షన్లు సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు.ముత్తారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు పక్కాల.



వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి బోడా నాగభూషణం, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు బోడ. అనిష్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు చింతలపూడి మాజీ సర్పంచ్ ధర్మరాజు,తాటి. అప్పారావు, కొత్తపూడి. శేషగిరిరావు , సత్తిపండు,జనసేన నాయకులు తూము.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత సుబ్రహ్మణ్యం కు అభినందనలు



**కర్ణాటక వాయిద్య సంగీతం డోలు అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వినుకొండ సుబ్రహ్మణ్యం**

గూడూరు, వాస్తవ తెలంగాణ :తిరుపతి జిల్లా,గూడూరు 2వ పట్టణ వాస్తవ్యుడు వినుకొండ సుబ్రహ్మణ్యం కి జాతీయ సంగీత నాటక అకాడమీ అవార్డు 2022 కి సంవత్సరానికి కర్ణాటక వాయిద్య సంగీతం– డోలు అవార్డును ప్రకటించడం జరిగింది. ఈ సంగీత నాటక అకాడమీ అవార్డును భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగ మార్చి 6వ తేదీన ఢిల్లీలోతీసుకోవడం జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గూడూరు వాసి వినుకొండ సుబ్రహ్మణ్యం శాలువా తో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రపతి అవార్డు తీసుకున్న సందర్భంగా తీసుకున్న, ఈరోజు తిరుపతి జిల్లా గూడూరు2 పట్టణంలోని, వినుకొండ సుబ్రహ్మణ్యం నివాసంలో, తిరుపతి జిల్లా టిడిపి నాయకులు బిల్లు చెంచురామయ్య యాదవ్, నాలి మధుసూదన్ యాదవ్ శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మడి వెంకటేశ్వర్లు, నాలి మధుసూదన్ యాదవ్, మేక శివ కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## నెలబల్లి రెట్టపల్లిలో జనసైనికుల రక్తదానం 50 మంది జనసేనలో చేరిక

చిల్లకూరు :, వాస్తవ తెలంగాణ న్యూస్ :చిల్లకూరు మండలం నెలబల్లి రెట్టపల్లి గ్రామంలో రామ్ చరణ్ జన్మదితోత్సవాన్ని పురస్కరించుకుని చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు, జనసేన నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే గ్రామంలోని 50 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జన సైనికుడు నయీమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో టీడీపీ–జనసేన విజయం సాధిస్తాయన్నారు. రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా ప్రతి రోజూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, వీర మహిళ చాముండి రాధమ్మ, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరవ రాజేష్, వెంకటగిరి జనసేన పార్టీ పట్టణాధ్యక్షులు రామారావు, అనిల్ కుమార్, వెంకటగిరి జనసేన పట్టణ ఉపాధ్యక్షులు, చిరంజీవి యువత అధ్యక్షులు, కోన రవిశంకర్, గూడూరు నియోజవర్గ పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షుడు



ప్రసన్నకుమార్ యువత వైస్ ప్రెసిడెంట్ విజయ్, గూడూరు పవన్ కళ్యాణ్ యువత టౌన్ అధ్యక్షుడు పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ హరి కుమార్, సాయి ధరంతేజ్ అభిమాన సంఘం అధ్యక్షుడు సునీల్, రమేష్, పెంచలయ్య, చిన్న, కృష్ణ, హసన్, శివ, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల కాలుష్యంపై ఏసీబీ నిఘ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి జిల్లాలో మెదక్ జిల్లాలో పలు పర్సనల్ నుంచి కలుషిత నీటితో పంటలు పండని దుస్థితి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 87% మూసివేసి మరో 179 పరిశ్రమలను హెచ్చరించారు. ఎక్కువ పరిశ్రమలు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉన్నాయి. పటాన్చెరు, పాషా మైలారం, గడ్డి పోతారం, కాజిపల్లి, బొంతపల్లి, అడియే బొల్లారం, దోమడుగు, ఇస్నాపూర్, బండ్లగూడ, గుండ్ల మార్చినూర్, బోర్ పట్ల, సదాశివపేట, జహీరాబాద్, కలకల్, గజ్వేల్ లో ఉన్న ఈ పరిశ్రమలపై ఎసిబి నిగా పెట్టింది. అలాంటప్పుడు కాలుష్య నియంత్రణ మండలి ఏమి చేస్తున్నట్లు ఎవరికి తెలియదు కాలుష్యాన్ని అరికట్టి పంట పొలాలను కాపాడాలని ప్రజలు కోరుచున్నారు. అలాగే కొన్ని పరిశ్రమలు పగలు రాత్రి లేకుండా నడుపుచున్నారు వీడికి కాంట్రాక్టు పద్ధతిలో లేబర్ ను కార్మికులను తీసుకొచ్చి కాంట్రాక్టుకు లాభం చేకూరుస్తున్నారు. అదే జీతం పనిచేసే కార్మికుడికి ఇస్తే అదే పని దినాలు మంచిగా పని చేస్తాడు ఇలాంటి కాంట్రాక్టు పద్ధతులు తీసివేయాలని పలు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిన ఇచ్చే జీతం తక్కువ వస్తుంది కాబట్టి కాంటాక్ట్ కు వెళ్లే డబ్బులను మాకు ఇస్తే మేము మంచిగా పని చేసి పరిశ్రమను బాగా చూసుకుంటామని కార్మికులు తెలిపారు.

## ఎన్ని పార్టీలు ఏకమైన గెలిచేది జగనన్న

**వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు**

జంగారెడ్డిగూడెం వాస్తవ తెలంగాణ న్యూస్ : జంగారెడ్డిగూడెం ఆలపాటి గంగాభవాని కళ్యాణ మండపంలో మేము సిద్ధం మా బూతు సిద్ధం అనే కార్యక్రమం చేపట్టారు. జంగారెడ్డిగూడెం మండలం చెందిన బూత్ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం.విజయ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ రాజు మాట్లాడుతూ వైసీపీని ఎదుర్కోవటానికి శత్రువులంతా ఏకమయ్యారని, వారికి మరోసారి బుద్ధి చెప్పేలా వైఎస్ఆర్సిపి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించే బాధ్యత బూత్ కమిటీ సభ్యులకు, కన్వీనర్లకు, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో జంగారెడ్డిగూడెం మండలంలో 59 బూత్ లకు, 59 బూత్ లో మెజారిటీ రావాలి దానికి మీరందరు సిద్ధం కావాలి విజయ రాజు పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రతీ సర్పంచ్ సిద్ధం కావాలి. ప్రతీ ఇంటికీ వెళ్లి వారికి ప్రభుత్వం ఎన్ని పథకాలు అందించారు. వైఎస్ఆర్సిపి పార్టీ చేసిన కార్యక్రమాలను వివరించాలన్నారు..అర్జునుడు లాంటి వారు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , సెత్రువులను సమూలంగా మట్టుపెడతారని, మన మందరం సైనికులుగా ముందుకు సాగాలన్నారు. గతంలో 56 బుతులలో మెజారిటీ తెచ్చారు... ఇప్పుడు 59 బూట్లలో మెజారిటీ తేవలన్నారు. ఈ నెల 13న తేదీన నందమూరి కళ్యాణ మండపంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సైజులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు వైఎస్ఆర్సిపి



రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథిన్ రెడ్డి, మాజీ మంత్రి ఆళ్ల.నాని , ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి. సునీల్ కుమార్ పెద్దలు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పోల్నాటి. బాబ్జి, ఎంపీపీ కొదమ. జ్యోతి, నియోజకవర్గ పరిశీలకుడు ఎం.సూర్యనారాయణ, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల కో%--%ఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, మండల కమిటీ అధ్యక్షులు వామిశెట్టి.హరిబాబు, రాఘవరాజు ఆదివిష్ణు, గురజాల.పార్థసారథి, మల్నీడి.బాబి, సాయిజ్యోతిక రెడ్డి, పొన్నాల.అనిత, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, బూత్ కమిటీల కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను చదివించాలి - అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



సూర్యాపేట టౌన్, శనివారం 09 (వాస్తవ తెలంగాణ న్యూస్) :ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు తప్పకుండా చదివించాలని విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, మహిళల కోసం ఓటు హక్కు, ఆస్తి హక్కు, సమాన పనికి సమానం వేతనపు హక్కు, ఎనిమిది గంటల పని దినాల హక్కు, ఉచిత నిర్బంధ విద్యాహక్కు, బాల కార్మికుల నిర్మూలన హక్కు, ప్రసూతి సెలవుల హక్కలను కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన ఆశయాలను కొనసాగించాలని, ఈ ప్రకృతిలో స్త్రీ పురుషులు సమానులే అని, ఆడ మగ అనే వివక్షతను ఎండగట్టాలని, ఆడవారు అబలలు కాదు సబలలు అని నిరూపించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యురాలు పాల్వాయి రజిని కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీరామ్ నగర్ కాలనీ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో హెూప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, నారి శక్తి పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి రజనీకుమారి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. మహిళలు ఇంటి పనికి, వంట పనికి పరిమితం కాకుండా శాస్త్ర సాంకేతిక విద్య వైద్య వ్యాపార వాణిజ్య సామాజిక సాహిత్య ఆర్థిక రంగాలలో అగ్రభాగాన ఉండాలని నిలవాలని ఆకాంక్షించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి విద్య ను నేర్చుకొని తాము అనుకున్న లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఎంతోమంది స్త్రీలు గృహంలో కానీ, ఉద్యోగం చేసే చోట మహిళలు హింసకు, అవమానాలకు, గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా అవమానాలు, అవహేళనలను ధైర్యంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఉద్యోగాలు చేసి ఆర్థికంగా స్థిరపడినప్పుడే గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు కూడా అన్ని రంగాలలో ఉత్తమ సేవలందించాలని, స్త్రీ పురుషులకు తారతమ్యం లేకుండా మహిళలకు ఆర్థిక స్వేచ్ఛనివ్వాలని కోరారు. స్త్రీ లేనిదే ఈ సృష్టి లేదని, మానవజాతి మనుగడనే లేదని వివరించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా ఎదగాలని ఆకాంక్షించారు. తాను ఈ ప్రాంతం నుంచి ఎదిగానని కన్నతల్లిని పుట్టిన ఊరును ప్రతివారు గుర్తుంచుకోవాలని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో హెూప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి దైద అనిత, మనం వికాస్ వేదిక అధ్యక్షులు, సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్, రెడ్ క్రాస్ సొసైటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఇరిగి కోటేశ్వరి, కవి, రచయిత హమీద్ ఖాన్, విశ్రాంత ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు, కవి, గాయకురాలు నల్లాన్ చక్రవర్తుల రోజా, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, కవి రచయిత, గోల్డ్ మెడలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ, సామాజిక కార్యకర్త దుర్గం వెంకటయ్య, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి చింతా జాన్ విల్సన్, కాంగ్రెస్ పార్టీ పదవ వార్డు ఇన్చార్జి చింత జానకి, మాజీ కౌన్సిలర్ సారగండ్ల మాణిక్యమ్మ, జాజిరెడ్డిగూడెం మండల హెూప్ అండ్ సింధు ఆర్ట్స్ అకాడమీ కోఆర్డినేటర్ దడిపల్లి వెంకట్, ఆల్ ఇండియా కోర్ కమిటీ సభ్యులు బైరు రమేష్, కారింగుల రమేష్, ఐ సి డి ఎస్ సి డి పి ఓ చంద్రిక, ఐసిడిఎస్ సూర్యాపేట మండల సూపర్వైజర్ ఉపేంద్ర, చిలుకూరు మండలం డిప్యూటీ ఎమ్మార్వో నాసిని కరుణ శ్రీ, మోతే మండల డిప్యూటీ తాసిల్దార్ అమరారపు పద్మజ నాగభూషణం, కత్తుల శృతి, కత్తుల లలిత, దాచేపల్లి లక్ష్మి, పుట్టల దుర్గ, శీలం జ్యోతి, చైతన్య, శారద, లలిత, మూడు సుజాత, శీలం జ్యోతి, మందపాటి మహేశ్వరి, కడెం అంజమ్మ, స్వీటీ ,సింధు, కళాకారులు చెరుకు శైలేందర్, ఆకారపు ఉపేందర్, పాముల వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు టీచర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బచ్చల కూరి జానయ్య, ఉపాధ్యాయులు నవీలే వెంకన్న, ఇరుగు జానీ, పాల్వాయి బిక్షం, తరాల కిరీటి, మేకల మహేష్, దైద గ్రీష్మన్ మహాజన్, కత్తుల రవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాకారులు పాడిన పాటలు, జర్నలిస్టు డాక్టర్ బంటు కృష్ణ వినిపించిన కవిత వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాల్లో విశేష కృషి సల్పిన మహిళలకు నారీశక్తి పురస్కారాలు 2024 తో పాటు శాలువాలతో సన్మానించి, సర్టిఫికెట్లు బహూకరించి, మేమెంటోలు అందజేశారు.

# మన్సూర్ అహ్మద్ పదవ వర్ధంతి నీ జయప్రదం చేయండి

**సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ కామ్రేడ్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి జహీరాబాద్ పట్టణం సిపిఐ నాయకులు భారత్ నగర్ కాలనీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మన్సూర్ అహ్మద్ పదవ వర్ధంతి నీ జయప్రదం చేయండి సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ కామ్రేడ్ మంచూరియ మధు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించుట కోసం తన సొంత ఆస్తుల అమ్ముకొని భారత్ నగర్ కాలనీలో 4000 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి ఘనత కామ్రేడ్ మన్సూర్ అహ్మద్ ఉందన్నారు ఆయన స్ఫూర్తితోనే జహీరాబాద్ నియోజకవర్గం లో అనేకమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు తయారయ్యారని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు సామాజిక శక్తులు లౌకికవాదులు జహీరాబాద్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.



# డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు సేవలు అభినందనీయం

**శ్రీశైలంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వర్కాల సూర్యనారాయణ**

శ్రీశైలం: మార్చ 9,వాస్తవ తెలంగాణ న్యూస్:తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు శ్రీశైల క్షేత్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు వర్గాల సూర్యనారాయణ అన్నారు. డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ నిత్య అన్నదాన సత్రంలో పేదలకు, భక్తులకు గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మందులను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సత్రంలో పేదలకు, భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటు మందులను పంపిణీ చేయాలన్న ఆలోచన రావడం సంతోషకరమని అన్నారు. డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు చేస్తున్న కృషి అభినందనీ-




యమని కొనియాడారు. అంతకుముందు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్రం ధర్మకర్తలు, భక్తులు, రోగులు, సిబ్బంది

# టూవీలర్ వాహనాదారులు హెల్మెట్ తప్పనిసరి



పిట్లం ఎస్సై నిరేష్ కుమార్

పిట్లం సుధీనం న్యూస్ వాహనదారులు వాహనం నడిపే సమయంలో అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని పిట్లం ఎస్ఐ నరేష్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నీ పోతిరెడ్డిపల్లి తండా సమీపంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని వాహనం ఉన్న ప్రతి వాహనదారుడు 18 సంవత్సరాల వయసు ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనం డ్రైవింగ్ చేయాలన్నారు. టు వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు ఇన్సూరెన్స్ ఆర్ సి ఇతర అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనదారుడు వాహనం నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. అతివేగంగా వాహనం నడపకూడదని ఆయన కోరారు. వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# సంత్ సేవాలాల్ గుడి నిర్మాణాన్ని కూల్చివేసిన రెవిన్యూ యంత్రాంగం గుడి పునర్నిర్మాణానికి ప్రభుత్వమే సహాయ సహకారాలు అందించాలి సేవలాల్ సమితి డిమాండ్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ జవహర్ నగర్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ సేవ లాల్ గుడి నిర్మాణాన్ని కూల్చివేసిన రెవెన్యూ యంత్రాంగం బంజారాల ఆరాధ్య దైవం మైన సంతు సేవాలాల్ గుడి నిర్మాణాన్ని కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండించిన బంజారా సేవా సమితి ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ బంజారా సంఘం అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ గతంలో మాకు ప్రభుత్వం 29 గుంటల భూమిని కేటాయించినప్పటికీ అది కాలక్రమేనా బస్తీగా ఏర్పడడం వలన ఉపయోగించుకోలేక పోయినాము గత ఫిబ్రవరి 15 తారీకున శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని విచ్చేసిన రాజకీయ నాయకులు ప్రభుత్వం మాకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని సర్వే నెంబర్ 612లో మా గుడి నిర్మాణానికి పనులు చేపడుతుండగా అడ్డుపడిన రెవెన్యూ యంత్రాంగం తక్షణమే రాజకీయ నాయకులు మాకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సాధ్యమైనంత తొందర్లో మాకు గుడి నిర్మాణం ఏర్పాటు చేయించాలని బంజారా సేవా సంఘం తరఫున డిమాండ్



# అల్వాల్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): ప్రజలకు అనునిత్యం అండగా ఉండి బాధితుల తరఫున మాట్లాడే గొంతుక జర్నలిస్టుగా తమ గొంతును వినిపించేందుకు అలుపెరగని పోరాటం చేస్తున్న ఈనాడు రమణ మరియు మహ న్యూస్ మాజీ అధ్యక్షుడు సుక్క రవిశంకర్ మరియు రమణ బలపరచి అందారి అంగీకారం ఏనుకోనారు గౌరవ అధ్యక్షురాలు సువర్ణ(జనం సాక్షి)రిపోర్టర్ వాసు అధ్యక్షుడు(సమాజం న్యూస్), నాగారాజు (స్వతంత్ర) రిపోర్టర్ ఉపఅధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శిగా రఘురాజు(ఎస్.ఎస్.వి టివి5), కోశాధికారి రవి గౌడ్ నేటిమనదేశం,సంయుక్త సలహాదారుడు నాగారాజు (మెట్రో టివి),సలహాదారులుగా సిద్దు, ఉదయ శ్రీ,లను కమిటీ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



**16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి వీరేంద్ర సరిత**

సూర్యాపేట టౌన్, శనివారం 09 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ): ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు తప్పకుండా చదివించాలని విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, మహిళల కోసం ఓటు హక్కు, ఆస్తి హక్కు, సమాన పనికి సమానం వేతనపు హక్కు, ఎనిమిది గంటల పని దినాల హక్కు, ఉచిత నిర్బంధ విద్యాహక్కు, బాల కార్మికుల నిర్మూలన హక్కు, ప్రసూతి సెలవుల హక్కలను కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన ఆశయాలను కొనసాగించాలని, ఈ ప్రకృతిలో స్త్రీ పురుషులు సమానులే అని, ఆడ మగ అనే వివక్షతను ఎండగట్టాలని, ఆడవారు అబలలు కాదు సబలలు అని నిరూపించాలని 16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి వీరేంద్ర సరిత అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీరామ్ నగర్ కాలనీ దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయురాలు నిర్మల అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళలు ఇంటి పనికి, వంట పనికి పరిమితం కాకుండా శాస్త్ర సాంకేతిక విద్య వైద్య వ్యాపార వాణిజ్య సామాజిక సాహిత్య ఆర్థిక రంగాలలో అగ్రభాగాన ఉండాలని నిలవాలని ఆకాంక్షించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి విద్య ను నేర్చుకొని తాము అనుకున్న లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఎంతోమంది స్త్రీలు గృహంలో కానీ, ఉద్యోగం చేసే చోట మహిళలు హింసకు, అవమానాలకు, గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా అవమానాలు, అవహేళనలను ధైర్యంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఉద్యోగాలు చేసి ఆర్థికంగా స్థిరపడినప్పుడే గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. స్త్రీ లేనిదే ఈ సృష్టి లేదని, మానవజాతి మనుగడనే లేదని వివరించారు. దుర్గామాత కమిటీ అధ్యక్షులు సీనియర్ ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో మాతృమూర్తులకు ఎంతో గౌరవం ఉండేదని సంస్కృతి సాంప్రదాయం భారతీయులకు గుండెకాయ లాంటిదని ఆ సంస్కృతిని సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని కోరారు. సలిగాంటి వీరేంద్ర సీనియర్ ఉపాధ్యాయులు నాగవెల్లి దశరథ పాడిన పాట సీనియర్ జర్నలిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ ఆలపించిన కవిత పలువురిని ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ కార్యక్రమంలో కీసర అనురాధ, గుండపనేని శిరీష దుర్గామాత కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహిళలను శాలువాలు వె-ంమెంటోల తో ఘనంగా సన్మానించారు తదుపరి మిఠాయిలు పంచారు.

## కక్కిరేణీ లో నారి శక్తి ఫిట్నెస్ రన్




రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ మరియు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కక్కిరేణి గ్రామంలో శనివారం మహిళలను ప్రోత్సహించుటకు అన్ని రంగాల్లో రాణించే విధంగా నారీ శక్తి ఫిట్నెస్ రన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ యువజన కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా వాలంటర్ కంబాలపల్లి సంపత్ కుమార్ యాదవ్ పాల్గొని వారు మాట్లాడుతూ మహిళలు ఆకాశంలో సగం - అవకాశంలో సగం అంటూ తమ శక్తి సామర్థ్యాలను పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు పోతున్న మహిళలకు ప్రోత్సాహం కల్పించుటకు నారి శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమం నిర్వహించి పరుగు పందెంలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందివ్వడం జరిగిందని వారు తెలిపారు. అలాగే సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ పకృతికి రూపం - సృష్టికి మూలం మహిళలేనని అక్షరం నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో ప్రగతి పదంలో ముందుకు నడుస్తూ సామాజికంగా ఆర్థికంగా , విద్య వైద్య మరియు క్రీడా రంగాలలోతోపాటు వివిధ ఉన్నత స్థాయిలో సంపూర్ణ మహిళా సాధికార దిశగా మహిళలను ప్రోత్సహించుటకు గ్రామాల్లో అనేక బహుమక కార్యక్రమాలు నిర్వహించుటకు ముందుకు రావాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో బెలీద సంపత్ , ఈదులకంటి శివకుమార్ , సింగారం శ్రీనివాస్ , మహిళలు బుర్ర మంగ , పిట్టల వసంత , కన్నెబోయిన లక్ష్మి , చిల్ల దేవయాని , తిరుగుడు వరమ్మ , మంగమ్మ , సునీత , లక్ష్మీ , ప్రభావతి , అంజమ్మ , పద్మ , ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) దేవాలయం విశిష్టత

రామన్నపేట - కోండ మలేశం గౌడ్ వాస్తవ తెలంగాణ న్యూస్



:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదాన్ పల్లి గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం భక్తుల నమ్మకముతో విరాజిల్లుతుంది. నాటి విష్ణు కుండలి మహాకాలము నుండి గుహలో సిద్ద మునుల చే పూజలు పొందినటువంటి దైవంగా. విష్ణు కుండలి శాసనాలలో సైతం మల్లికార్జున ప్రస్తావనం ఉన్నదని. ఆనాడు స్వామికి... పట్టపు రాణులు. రాజులు.. ప్రత్యేక పూజలు నిర్వహించే వారిని. బి ఎన్ శాస్త్రి శాసన ఆధారంగా తెలిపారు... చాలా పూర్వం నుండి రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులతో ప్రతి మహాశివరాత్రికి స్వామివారి కల్యాణానికి విచ్చేస్తున్నారని. ప్రతి అమావాస్యకు ఈ కొండపై నిదుర చేస్తే సర్వరోగాలు నయమవుతాయని స్వయంగా స్వామివారే కలలో వచ్చి వైద్యం చేస్తారని.... ఆరోగ్యంతో తిరిగి భక్తులు ఇంటికి వెళతారని... ఈ కొండపై ఉన్న కోనేరు ప్రత్యేకమని... ఔషధ గుణాలు కలిగిన కోనేరుగా పేరు ఉందని. ఈ కోనేరు నుండి జలానీ.. తీసుకుని తమ పాడిపంటలపై ఇంటిపై చల్లుకుంటే ఎలాంటి రోగాల బారిన పడవని భక్తుల నమ్మకం.... స్వామివారి దేవాలయానికి ఎగువ భాగాన ఉన్న కొండపైన స్వరంగమార్గంలో పుట్ట లింగాలు.. ఉన్నాయని సిద్ధులు మునులు ఇప్పటికీ అక్కడ తపస్సు చేస్తుంటారని... భక్తుల నమ్మకం. రాత్రి వే-



ళలో స్వామివారికి మునులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని... . ఇక్కడ ఈ ఆలయం భక్తుల నమ్మకానికి ఎంతో ప్రత్యేకమని. ఇదే కొండపై ఉన్నటువంటి పాదాల గుండు ఎంతో ప్రత్యేకత... స్వామివారి ఆలయం నుండి పాదాల గుండు వరకు ప్రతి శివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని మూడు రోజులు పల్లకిలో స్వామివారి సేవ కార్యక్రమం. ప్రభా కార్యక్రమం. నిర్వహిస్తారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో. ఈర ముష్టి బృందం చే వీరభద్రేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో భాగంగా. ఖడ్గాలు. ప్రభ ఊరేగింపు. ప్రత్యేకత చాటుకుంటాయి. ఈ కొండపైన పాదాల గుండు సమీపంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుహలో వెలసి ఉన్నది అక్కడ ప్రతి మంగళవారం రోజున భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు రాత్రి వేళలో అమ్మవారి ప్రాంగణంలో నిద్రించడం వలన ఆరోగ్య సమస్యలు నయమైతాయని భక్తుల అపార నమ్మకం... ఏది ఏమైనా శ్రీ భ్రమరాంబికమల్లికార్జున స్వామి దేవాలయం దినదినం అభివృద్ధి చెందుతూ భక్తుల కోరికలు తీర్చుతూ కొంగుబంగారంగా వీరాజిల్లుతుంది శివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా కొండ ప్రాంతం శివనామస్మరణతో భక్తుల కోలాహలంతో మారు మోగుతుంది....

## గంగ భవాని గుడి నిర్మాణానికి 100 బ్యాగుల సిమెంట్ దాత: కల్లూరి సైదమ్మ నగేష్



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామంలో నిర్మించ తలపెట్టిన గంగా భవాని ఆలయ నిర్మాణానికి పల్లివాడ వాస్తవ్యులు సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ తన వంతు సహాయంగా 100 సిమెంట్ బస్తాలను సహకారం చేశారు .ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల సైదులు,పెద్ద గొల్ల దండిగ పరమేశ,మేకల బిక్షమయ్య, దండిగ నర్సింహా,దండిగ నాగరాజు,కంబాలపల్లి మధు, పావిరాల లివేందర్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యాదవ సంఘం సభ్యులు పలువురు కుల పెద్దలు

## గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మల్లు నందిని

ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఖమ్మం నగరం ట్రంకు రోడ్డు లోని శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి గారు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ అయినా మల్లు నందిని గారు దర్శిదర్శించుకుని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ %ూ% బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మాడిశెట్టి మదన్మోహన్ పుచ్చకాయల వీరభద్రం శ్రీనివాస్ రెడ్డి. శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య దొబ్బల సౌజన్య బుల్లెట్ బాబు వడ్డే నారాయణ దేవేందర్ బాణాల లక్ష్మణ్ ఎస్కే రజ్జి గెల్లా కృష్ణవేణి టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ఆలయ అర్చకులు మరియు భక్త



బృందం సభ్యులు పాల్గొన్నారు

## వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండాలి




కొడారి వెంకటేష్. సామాజిక కార్యకర్త

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : వేసవి కాలంలో ప్రజలు , ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు.

శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన "మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ" కార్యక్రమం ను ఆయన ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికులు వేసవికాలం లో ఆరోగ్యాన్ని హాని కలిగించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీం లాంటి వాటి జోలికి వెళ్లకుండా, మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదులు ఓడించి విప్లవ శక్తులను ఐక్యం చేయడమే రాయల సుభాష్ కు నివాళి

కూసుమంచి వాస్తవ తెలంగాణ :తిరుమలాయపాలెం మండలం ఫాసిస్టు మతోన్మాదులను ఓడించి విప్లవశక్తులను ఐక్యం చేయడమే రాయలసుభాష్ చంద్రబోస్కు అర్పించే నిజమైన నివాళి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ పిలుపు ప్రజా పంథామార్గంలో ప్రజా ఉద్యమాలను నడిపించి దోపిడీ పాలకవర్గాలకు, మతోన్మాద ఫాసిస్టు, కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాల కు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ పిలుపునిచ్చారు. శనివారం పిండిప్రోలు గ్రామంలో




పార్టీ జాతీయ నాయకులు రాయల సుభాష్ చంద్రబోస్ ఎనిమిదవ వర్ధంతి, పార్టీ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతిని జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరావు అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. సభ ప్రారంభానికి ముందుగా హాజరైన వందలాదిమంది ప్రజలు ప్రదర్శనగా వెళ్లే రాయల సుభాష్ చంద్రబోస్ స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి జండావిష్కరణ చేశారు. పార్టీ జాతీయ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. హాజరైన నాయకులు చిత్రపటానికి పూలు వేసి అమరవీరులకు జోహార్లు అర్పించారు.సభలో ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ సుమారు 50 సంవత్సరాలు పాటు రహస్య జీవితంలో ఉండి, ప్రజలను చైతన్యవంతం చేస్తూ, దేశంలో పెరిగిపోతున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా విప్లవ పార్టీలన్నీ కలిసి పోరాడాలని కోరుకున్నారని ఆయన అన్నారు. సుభాష్ చంద్రబోస్ తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంవిప్లవ పాఠాలతో, జాతీయోద్యమ పోరాటాల స్ఫూర్తి తోటి, భారతదేశంలో జరిగిన అనేక కార్మిక రైతు పోరాటాలు స్ఫూర్తితో జాతీయస్థాయిలో ఎదిగాడని ఆయనన్నారు.ప్రజా పోరాటాలలో అనేకమంది అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి త్యాగాలను వృధా పోనీయకుండా ముందుకు తీసుకుపోవాలని రాయల సుభాష్ చంద్రబోస్ ఆకాంక్షించారని ఆయన అన్నారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాసిస్తూ మతోన్మాదం తీవ్రంగా పెరిగిపోయి ప్రజల మీద అమానుష దాడులను కొనసాగిస్తున్నదని, నేడు అదే ప్రమాదకర స్థితిలో ఉన్నదని ప్రజలందరూ కూడా వామపక్ష శక్తులందరూ కూడా ఐక్యంగా ఎదుర్కొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి సుభాష్ దేవ్ ప్రసంగిస్తూ రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన ఆశయాలు సిద్ధాంతాలు సఫలీకృతం కావాలంటే విప్లవశక్తులందరూ కూడా ఐక్యం కావాలని అందుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కృషి చేస్తుందని,రవి కూడా అదే కోరుకున్నారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి ప్రజలందరూ కూడా ఆయన నడిచిన మార్గంలో ముందుకు నడవాలని ఆయన కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ రాయల నాగేశ్వరరావు ప్రజల మీద దాడులు చేస్తున్న భూసాన్య పెత్తందారి వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రశ్నించుటం నేర్పారని, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా వారన్నారు అని పిలిపునిచ్చారు. తిరుమలాయపాలెం మండలంలో రాయల నాగేశ్వరరావు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో గ్రామాభివృద్ధిలో అలుపెరగని పోరాటం చేశారని జూనియర్ కాలేజీ, హైస్కూలు, సంత, హాస్పిటల్అభివృద్ధి కోసం కృషి చేశారని ఆయన అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోలిట్ బ్యూరో సభ్యురాలు కే రమ, పార్టీ జాతీయ నాయకులు కృష్ణ గోగయ్, గోకినేపల్లి వెంకటేశ్వర రావు, రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య, సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం, పార్టీ పాలెం డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, పార్టీ డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకుల పుసులూరి పుల్లయ్య, పిఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజినీ, మండల నాయకులు పులుగుజ్జు వెంకటస్వామి తదితరులు ప్రసంగించారు.ఈ సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. ఆరెంపల వెంకన్న,గొడుగు విజయ్, గొడుగు ముత్తమ్మ,ఎడ్లపల్లి నవీన్, నామా అప్పారావు,కత్తుల మల్లయ్య,నారాయణ, వీరబాబు, మధు, శంకర్, గోకినేపల్లి నరేష్ రామనబోయిన వెంకటేశ్వర్లు, రామనబోయిన నరసన్న, మీగడ సత్యం, మీగడ సైదులు, కలపాల జయమ్మ, కల్పన, వెంకటమ్మ, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఆర్మూర్ మార్చ్ 09, వాస్తవ తెలంగాణ న్యూస్: ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించారు. వినయ్ కుమార్ నానమ్మ గంగవ్వ ఇటీవల మరణించడంతో ఆర్మూర్ లోని ఆయన నివాసంలో పరామర్శించారు. అంతకు ముందు గంగవ్వ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్,నరాల రత్నాకర్,మాజి నిజం సాగర్ కెనాల్ ఛైర్మన్ మిర్ధపల్లి సాయి రెడ్డి , ఫతేపూర్ శ్రవణ్ రెడ్డి గారు, జి టి పి ఎల్ ఎండి ప్రకాశ్ రెడ్డి ,ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను భాయ్ ,కౌన్సిలర్లు అయ్యప్ప శ్రీనివాస్ ,ఖందేశ్ శ్రీనివాస్ ,రవి గౌడ్ ,కాశిరం ,ఆకుల రాముడు ,ఫయాజ్ ,అథిక్ ,రహమాన్ ,ఆర్మూర్ పట్టణ మరియ మండల



అధ్యక్షులు సాయి బాబా గౌడ్ ,చిన్న రెడ్డి ,ఆలూర్ మండల అధ్యక్షులు ముక్కెర విజయ్ మరియు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇస్సాపల్లి జీవన్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో మండల మహిళా అద్యక్షురాలు యువజన కాంగ్రెస్ శక్తి సూపర్ షి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గాదె శోభారాణి అద్వార్యంలో గ్రామంలోని మాతృమూర్తులను మరియు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తోన్న సోదరీమణులను సన్మానించడం జరిగింది. గాదె శోభారాణి మాట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండలని రాజకీయంగా ఏదగలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుమాతుల దాత అయ్యడపు కవిత, మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు సద్దల మంగమ్మ, మహిళా మాజి సర్పంచ్లు దేవీరెడ్డి సవిత్రమ్మ, దోగిపర్తి పద్మ, కునురు రాములమ్మ మహిళా మాజి వర్డ్ మెంబర్స్ తొలుపునూరి అపర్ణ, జంపాల అండాలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పారిశుద్ద కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మెడా ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ మార్చ్ 9 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఉమ్మెడా గోదావరి నది తీరాన గల ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం ముగించుకొని స్థానిక ఆలయ సభ్యులు సదర స్వాగతం పలికారు ఆలయ విశిష్టత,ప్రాముఖ్యత గురించి ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు తెలిపారు.ఆలయ సభ్యులు ఐక్యత తో ఆలయం మరింత ప్రాచుర్యం పొందలనీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటిసారి వచ్చిన తనకు ఆలయ పరిసరాలు ఆకట్టుకున్నాయి అని ఆలయం లో శివలింగం చూస్తే తెలియని అనుభూతి ఉంది అని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు భుతం సాయిరెడ్డి, ఉమ్మెడ మాజీ ఉప సర్పంచ్ దొంకేస్వర్ సాయిరెడ్డి,రవీందర్,ముత్యం తదితరులు పాల్గొన్నరు



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028